

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం

03 డిసెంబర్ 2025 పేజీలు : 08




- డివిజన్లలో పార్టీ బాధ్యతలు చేపట్టిన నేతలకు దిశానిర్దేశం చేసిన మంత్రి నారాయణ
- పార్టీ కోసం కష్టపడిన వారికి భవిష్యత్తు ఉంటుందని వెల్లడి
- ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన

### కూటమి ప్రభుత్వానికి

# నేతలు, కార్యకర్తలు కీలకం



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే వారికి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని 28 డివిజన్లకు సంబంధించి నూతనంగా బాధ్యతలు చేపట్టిన నేతలతో మెడికల్ కాలేజ్‌లోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మంత్రి నారాయణ సమావేశం నిర్వహించారు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పని చేయాలని వారిచేత సామూహిక ప్రమాణం చేయించారు. డివిజన్లలో పార్టీ బలోపేతంపై వారికి దిశా నిర్దేశం చేశారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 2024 ఎన్నికల్లో 72,489 ఓట్ల మెజారిటీతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. 2014 చేసిన అభివృద్ధికి ప్రతిఫలాన్ని ఇచ్చారని, అభివృద్ధిని కాంక్షించే అత్యధిక మెజారిటీని ప్రజలు ఇచ్చారన్నారు. సుమారు 3600 మంది కార్యకర్తలు ఎన్నికల్లో కష్టపడ్డారని, ప్రజల ఆకాంక్షలు తీరుస్తూ కార్యకర్తలకు అండగా ఉంటామని మంత్రి భరోసా కల్పించారు. ఎన్నికల్లో చెప్పిన దానికంటే ఎక్కువగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కార్యకర్తల -మిగతా 2లో

### మండలాలు విభజినతో నెల్లూరు

# సంపదకు నష్టం


**బీజేపీ నేత మిడతల రమేష్**



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు మండలాలను తిరుపతిలో కలిపి నెల్లూరును జిల్లా సంపదకు నష్టం కలిగించడాన్ని బీజేపీ నేత మిడతల రమేష్ ఒక ప్రకటనలో ఖండించారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే గూడూరు నెల్లూరులో కలుపుతామన్న ముఖ్యమంత్రి ఎన్నికల హామిని విస్మరించారు. గూడూరుతో పాటు నెల్లూరు జిల్లాలోని సంపద సృష్టించే రాపూరు, సైదాపురం, కలువాయి మండలాలను తిరపతికి తరలించుకుపోతున్నారు. స్థానిక ప్రజల మనోభీష్టాలకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి వైఖరి ఉండడంతో ప్రజల మనసులలో ఆందోళన నెలకొంది. అన్ని ప్రాంతాల వారు తమకు తోచినవిధంగా నిరసన తెలపడం ప్రారంభించారు. నెల్లూరు జిల్లా నుండి కండలేరు డ్యాంను వేరుచేస్తే నీటి నిర్వహణ, రెవెన్యూ నిర్వహణలలో సమస్యలు తలెత్తుతాయి. రిపేరియల్ రైట్స్ పొందిన పొదలకూరు మనుబోలు రైతుల హక్కులు హరింపబడతాయి. రాపూర్, కలువాయి, -మిగతా 2లో

# గృహ నిర్బంధంలో వృద్ధురాలు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :**

మండలంలోని కొత్త కోడూరు గ్రామంలో స్థానికుల వివరాల మేరకు.. ఒక వృద్ధురాలను ఏకంగా ఇంట్లోనే బంధించి ఉంచుతున్నారన్న విషయం గ్రామస్తులను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. బయటకు వచ్చిన వివరాలు గ్రామంలో పెద్ద ఎత్తున చర్చనీయాంశం అయ్యాయి. పైనుంచి చూస్తే ఆమెకు అన్నీ ఉన్నట్టే అనిపించినా.. వాస్తవానికి ఆమె పరిస్థితి దయనీయంగా ఉంది. ఆమెకు వచ్చే పింఛన్ మొత్తాన్ని కూడా ఆమె బంధువులు కాజేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పెన్షన్ కోసం ఆమె ఎదురుచూసినా.. ఆ డబ్బు ఆమె చేతికి రాకుండానే ఆమె బంధువులు తీసుకొని వెళ్ళిపోతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. **ఇక భోజనం విషయానికి వస్తే..** 'ఖైదీలకు వేసినట్టుగా ముందుంచి వదిలేస్తున్నారు.. మనిషిగా గౌరవం కూడా లేదు' అని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాట్లాడలేని స్థితిలో ఉన్న ఆమెను ఇలా నిర్బంధించడం అమానుషమని మహిళలు మండిపడుతున్నారు. ఆమె ఆరోగ్యం, ఆత్మగౌరవం గురించి ఎవరికీ పట్టని ఈ దారుణ దృశ్యం చూసి గ్రామం మొత్తం దిగ్భ్రాంతికి గురైంది. 'రోజురోజుకు ఒంటరిగా ఇలా జీవించడం చూస్తుంటే.. గుండె పగిలిపోతోంది' అని స్థానికులు కన్నీరు పెట్టుకుంటున్నారు.

కొత్త కోడూరులో -మిగతా 2లో

### అవిశ్వాస తీర్మానానికి

# కుదిరిన ముహూర్తం





**18న మేయర్‌పై అవిశ్వాస తీర్మానం**

నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతిపై అవిశ్వాస తీర్మానానికి సంబంధించి ఈనెల 18వ తేదీ అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.

వివరాలు 2లో

# మంత్రి ఆనం సుడిగాలి పర్యటన

ఆత్మకూరు మునిసిపల్ పరిధిలోని వెంకటరావుపల్లి, నెల్లూరుపాళెం, పేరారెడ్డిపల్లి, ఆత్మకూరు పట్టణంలోని పలువార్డుల్లో మంగళవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సుడిగాలి పర్యటన చేశారు.



వివరాలు 8లో

# వరద నీటిని తొలగించేలా చర్యలు

### కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ.నందన్ నగరవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు వరదనీటి ప్రవాహాన్ని పర్యవేక్షించేందుకు మంగళవారం ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి వివిధ ప్రాంతాలలో పర్యటించారు. ముందుగా మాగుంట లేఔట్ కే.కే.ఆర్ గౌతం పాఠశాల సమీపం ఐదో వీధిలో రోడ్లపై నిలిచిన వరద నీటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించేందుకు కచ్చ డ్రైన్ ఏర్పాటు చేయమని ఆదేశించి పనులను పర్యవేక్షించారు. స్థానికంగా ఉన్న ఎం.ఎస్.ఆర్ పార్కు సమీపంలో రోడ్లపై నిలిచిన వరద నీటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. విజయ మహల్ గేటు ప్రాంతం నేతాజీ పైలెట్ స్కూల్ పరిసర ప్రాంతాలలో మెగా డ్రైన్ కాలువలో వర ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి అధికారులకు వివిధ సూచనలు జారీ చేశారు. కొత్త హాల్ సమీపంలోని జయదర్శన్ అపార్ట్మెంట్ సమీపంలో మెగా డ్రైను కాలువలో వరద నీటి ప్రవాహానికి ఇటీవల చేపట్టిన పూడికతీత పనులను కమిషనర్ పరిశీలించారు. స్థానిక వెంకటరమణ హొటల్ సమీపంలోని మెగా డ్రైన్ కాలువపై చేపట్టిన అక్ర మ నిర్మాణాలను యుద్ధ ప్రతిపాదికన తొలగించి, డ్రైను కాలువలలో వరదనీటి ప్రవాహం సాఫీగా జరిగాలా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాల య కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొడవలూరులో గంజాయి కలకలం : భార్యాభర్తల అరెస్ట్



**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గంలోని కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలో గంజాయి పట్టివేత కలకలం రేపింది. సీఐ సురేంద్రబాబు తెలిపిన వివరాల ప్రకారం.. నార్త్ రాజుపాలెంలోని గండవరం ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద అనుమానంగా ఉన్న ఇద్దరు భార్యాభర్తలను విచారించగా, ఏడు కిలోల గంజాయి ఉన్నట్లు తెలిసింది. భార్యాభర్తలిద్దరినీ అదుపులోకి తీసుకుని, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిని కోర్టులో హాజరు పరుస్తామని సీఐ చెప్పారు. మండలంలో అక్రమ రవాణా, విక్రయాలను అణచివేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సురేంద్రబాబు తెలిపారు. ప్రజలు, బాధ్యత కలిగిన పౌరులు తమకు తెలిసిన సమాచారం వెంటనే 112 నంబర్‌కు కాల్ చేసి తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. గంజాయి, చికెన్ వేస్ట్ వంటి సమస్యలను పూర్తిగా అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఎలాంటి సమాచారమైనా వెంటనే 112 నంబర్‌కు తెలియజేయాలని ప్రజలను కోరారు.

# కోవూరులో వామపక్షాల బంద్



**కోవూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా నాట్యమండలి కళాకారుడు నెల్లూరు రూరల్ కార్యదర్శి పెంచలయ్యను గంజాయి మాఫియా హత్య చేసిన సందర్భంగా నిరసన తెలుపుతూ వామపక్షాల ఆధ్వర్యంలో కోవూరులో బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా బజారు సెంటర్లో బైఠాయించి నినాదాలు చేస్తూ బంద్ చేపట్టారు. గంజాయి మాఫియా చేతిలో అసువులు బాసిన పెంచలయ్యకు నిరసన తెలుపుతూ.. స్వచ్ఛందంగా దుకాణాలను వ్యాపారస్తులు మూసివేసి బందుకు సహకరించారు. ఈ సందర్భంగా సిపిఎం నేత గండవరపు శేషయ్య మాట్లాడుతూ.. ప్రశ్నిస్తే వాళ్ళని చంపే విధంగా నేటి సమాజం ముందుకు వెళుతుందని, రోజుకి హత్యలు జరుగుతుంటే.. ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయన్నా రు. రోజురోజుకు గంజాయి ఆగడాలు పెరిగిపోతున్నా యని, వాటిని అరికట్టాలని తెలిపారు. పెంచలయ్య కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకోవాలని, ప్రభుత్వం 50 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వామపక్ష నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# విఎస్‌యూలో 'ఏఐ ఇంటిగ్రేషన్'పై ఎఫ్‌టిపి రెండో రోజు విజయవంతం




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (విఎస్‌యు) కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న 'ఏ ఐ ఇంటిగ్రేషన్ ఇన్ టీచింగ్ లెర్నిం గ్ అండ్ రీసెర్చ్' ఫ్యాకల్టీ డెవల ప్మెంట్ ప్రోగ్రాం (ఎఫ్‌డిపి) రెండో రోజు సాఫల్యంగా కొన సాగింది. బోధన, పరిశోధన రంగాల్లో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగంపై నిపుణులు కీలక అంశాలను వివరించారు. ముఖ్య వక్త ఐసీటీ, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ హెడ్ ఆచార్య కే.శ్రీనివాస్ ఈ సందర్భంలో మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థలో ఏఐ అనుసంధానం అవసరాన్ని వివరించా రు. వ్యక్తిగత అభ్యాసం, ఇంటెలిజెంట్ ట్యూటరింగ్ సిస్టమ్స్, ఆటోమేటెడ్ అసెస్‌మెంట్స్ వంటి అంశాల్లో ఏఐ పాత్రను ఆయన హైలైట్ చేశారు. పరిశోధనలో డేటా విశ్లేషణ, సాహిత్య సమీక్ష, కొత్త పరికల్పనల రూపకల్పనలో ఏఐ మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) సాధనాల ప్రాముఖ్యతను వివరించారు. ఏఐ సంబంధిత నైపుణ్యాలు, గోప్యత, డేటా భద్రత, నైతిక అంశాలపై అధ్యాపకులు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని కూడా సూచించారు. వీక్షణకు హాజరైన ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఉన్నత విద్యలో గుణాత్మక మార్పులకు ఏఐ ఆధారిత బోధనా పద్ధతులు ఎంతో ఉపయోగ కరంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, డాక్టర్ ఎం.ఉస్సేనయ్య, డాక్టర్ జి.విజయలక్ష్మి, ఆచార్య అందే ప్రసాద్, ఆచార్య సుజా ఎస్.నాయర్, ఆచార్య టి.వీరారెడ్డి, డాక్టర్ ఆర్.మధుమతి, డాక్టర్ వై.విజ య, డాక్టర్ వెంకటరాయులు, డాక్టర్ చెంచురెడ్డి, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలాలు విభజినతో
# నెల్లూరు సంపదకు నష్టం

*(మొదటి పేజీ తరువాయి)*

సైదాపురంలలో ప్రభుత్వ భూములు అటవీ సంపద, సహజ వనరులు, కమర్షియల్ పంటలు అధికం. మైక గనులు కోల్పోతారు. విభజన చేసే మండలాలను నెల్లూరులోనే కలపాలి. రాజకీయాలకు అతీతంగా అన్ని మండలాల ప్రజలు తమ నిరసన అభ్యన్తరాలను తెలుపలని రమేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గృహ నిర్బంధంలో వృద్ధురాలు

*(మొదటి పేజీ తరువాయి)*

జరుగుతున్న ఈ అన్యాయం ఇప్పటికైనా ఆగాలని, ఆమెను నిర్బంధన నుంచి విడిపించాలని, కనీసం తగిన సంరక్షణ, గౌరవం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. స్వచ్ఛంద సంస్థలు, మానవహక్కుల సంఘాలు వెంటనే స్పందించి వృద్ధురాలికి తగిన న్యాయం చేయాలని గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు కోరుతున్నారు. ఈ ఘటన గ్రామ మహిళల భద్రతపై మరొకసారి పెద్ద ప్రశ్నార్థక చిహ్నాన్ని ఉంచింది.

## కూటమి ప్రభుత్వానికి
# నేతలు, కార్యకర్తలు కీలకం

*(మొదటి పేజీ తరువాయి)*

సంక్షేమానికి ఏడాది కి రూ.10 కోట్లు.. నా సొంత నిధులు ప్రకటించానని మరోసారి గుర్తు చేశారు. మాట ప్రకారం ఆర్థిక సాయం కోరిన కార్యకర్తలకు 25 వేల రూపాయలు వంతున ఇస్తున్నానన్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు, యువనేత లోకేష్ ఆదేశానుసారం పార్టీ బలోపేతానికి ముందుకు సాగుతున్నామ న్నారు. కార్యక్రంలో డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, తహసీన్, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, రాష్ట్ర వేర్‌హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివా సులు, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పిటిసీ విజేతా రెడ్డి, కార్పొరేటర్లు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# అవిశ్వాస తీర్మానానికి కుదిరిన ముహూర్తం

### 18న మేయర్‌పై అవిశ్వాస తీర్మానం

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతిపై అవిశ్వాస తీర్మానానికి సంబంధించి ఈనెల 18వ తేదీ అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. ఇటీవల నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, తహసిన్, తెలుగుదేశం పార్టీకి చెందిన 40 మంది కార్పొరేటర్లు నగర పాలక సంస్థ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లుకు వినతి పత్రం ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం సంబంధిం చి 15 రోజుల లోపల పెట్టవలసి ఉండడంతో జిల్లా కలెక్టర్ ఈ నెల 18వ తేదీ అవిశ్వాస తీర్మానం మేయర్‌పై పెట్టేందుకు లిఖితపూర్వకం గా ఇచ్చినట్లు సమాచారం. అవిశ్వాస తీర్మానానికి సంబంధించి నగరపాలక సంస్థలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు కానుంది. ఇప్పటికే తెలుగుదేశం పార్టీకి 42 మంది దాకా కార్పొరేటర్లు ఉన్నారు. నగరపాలక సంస్థలో మొత్తం 54 మంది కార్పొరేటర్లు ఉండగా, వారిలో ఎక్కువ మంది తెలుగుదేశం పార్టీ చెందిన కార్పొరేటర్లు ఉన్నా రు. మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెడితే ఎక్కువ మంది మేయర్‌కు వ్యతిరేకంగా కార్పొరేటర్లు ఉన్నారు. నగరపాలక సంస్థ మేయర్ సీటు ఎస్టీ జనరల్‌కు కేటాయించిన విషయం తెలిసిందే. దీంతో గతంలో నెల్లూరు రూరల్ పరిధిలోని 12వ డివిజన్ చింతారెడ్డి పాలెం నుంచి కార్పొరేటర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై పొట్లూరి స్రవంతి మేయర్‌గా ఎన్నికైనారు. నాలుగు సంవత్సరాల అనంతరం మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు సిద్ధమయ్యారు. మేయర్‌గా మళ్లీ ఎస్టి మహిళనే పెట్టాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు. దీంతో నూతన మేయర్‌గా ఎన్నుకునేందుకు నగరపాలక సంస్థ 53వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ సుజాతను నూతన మేయర్‌గా ఎన్నుకోనున్నారు. అందుకు సంబంధించి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. మొత్తం మీద మేయర్ సీటు తెలుగుదేశం పార్టీ చెందిన దేవరకొండ సుజాతను 18వ తేదీన నూతన మేయర్‌గా ఎన్నుకోనున్నారు.

# ప్లాస్టిక్, ఏస్తెటిక్ సర్జరీలో విప్లవాత్మక మార్పులు

## మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ ఏవి రెడ్డి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్లాస్టిక్ సర్జరీ రంగంలో ఈ 21వ శతాబ్దం ప్రారంభం నుండే మహత్తరమైన పురోగతి చోటుచేసుకుంది అని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ ఏవి రెడ్డి తెలిపారు. ఏవి రెడ్డి మాట్లాడుతూ.. జన్యుపరమైన లోపాలు, శరీర అభివృద్ధిలో ఏర్పడే అసమానతలు, వయస్సు పెరుగుదలతో వచ్చే మార్పులను సరి చెయ్యడంలో ఆధునిక ప్లాస్టిక్ సర్జరీ కీలకపాత్ర పోషిస్తోంది. నేటి సమాజం ప్లాస్టిక్ సర్జరీని కేవలం 'అందాల శస్త్రచికిత్స'గా భావించినా, ఇది రూపం, ఆకృతి, విశ్వాసాన్ని పునరుద్ధరించే వైద్యశాఖగా నిరూపించుకుంది అని తెలిపారు. సిలికాన్, టైటానియం, పాలిథిలీన్ వంటి పదార్థాలతో తయారైన అల్లోప్లాస్టిక్ ఇంప్లాంట్లు ముఖ నిర్మాణం సరిచేయడంలో, మొహం, దవడ ఎముకలను సరిచేయడంలో, ముక్కు ఆకృతిలో మార్పులు చేయడంలో, అలాగే ఛాతీ ఆకృతిని మెరుగుపరచడంలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. కాన్సర్ కారణంగా మాస్టెక్టమీ చేసిన మహిళల్లో ఛాతీ పునర్నిర్మాణానికి కూడా బ్రెస్ట్ ఇంప్లాంట్లు కీలకంగా మారాయి అన్నారు. సాధారణ చికిత్సలైన ఫిల్లర్స్, బోటాక్స్ వంటి ప్రక్రియలు అవుట్‌పేషెంట్‌గా చేయవచ్చు. కానీ మరింత క్లిష్టమైన శస్త్రచికిత్సలకు డే-కేర్ లేదా స్వల్పకాలిక ఆసుపత్రి బస అవసరం అవుతుంది. రైనోప్లాస్టీ (ముక్కు సరిచేయడం), ఫేస్ లిఫ్ట్, కను బొమ్మలు, కనురెప్పల శస్త్రచికిత్స, దవడ/గడ్డం సరిచేయడం, లైపో లైపోసక్షన్‌బీ అబ్డోమినోప్లాస్టీ (టమ్మీ టక్) వంటి శస్త్రచికిత్సలు ఆకృతిని మెరుగుపరచడంలో, వయస్సు ప్రభావాన్ని తగ్గించడంలో అత్యంత ప్రభావవంతంగా ఉంటాయి. ఇవి ఎక్కువకాలం నిలిచే ఫలితాలు ఇస్తాయి, అయితే జీవనశైలి, వయస్సు ఆధారంగా మార్పులు చోటుచేసుకోవచ్చు అన్నారు. పురుషుల్లో కనిపించే గైనెకోమాస్టియా (స్త్రీ తరహా ఛాతీ పెరుగుదల) సమస్యకు యువకులు, మానసిక ఒత్తిడి కారణంగా అధికంగా శస్త్రచికిత్సకు మొగ్గు చూపుతుంటారు. ముఖ్యంగా, ఈ శస్త్రచికిత్సలన్నీ కనబడని మచ్చలతో (హిడెన్ స్కార్) చేయగలగడం వల్ల చాలా మంది రహస్యంగా ఈ చికిత్సలను పొందడానికి ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా ఈ ఆధునిక ప్లాస్టిక్, ఏస్తెటిక్ శస్త్రచికిత్సలు ఒకప్పుడు మెట్రో నగరాలకే పరిమితం అయితే ఇప్పుడు జిల్లా స్థాయి కేంద్రాల్లో కూడా అత్యున్నత నాణ్యతతో, తక్కువ ఖర్చుతో, మెరుగైన సౌకర్యంతో అందుబాటులో ఉన్నాయి అన్నారు. దీంతో పట్టణ, ఉపనగర, గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అత్యుత్తమ వైద్యాన్ని నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ నందే పొందగలరు అని తెలిపారు.

# పేదకుటుంబాల ఆరోగ్యానికి భరోసాగా సీఎం సహాయనిధి

## ఆత్మకూరులో నేటివరకు 5.72కోట్లు : మంత్రి 'ఆనం'

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పేదకుటుంబాల ఆరోగ్యానికి సిఎం సహాయనిధి ఎంతో ఆసరాగా, భరోసాగా ఉందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరులోని ఆర్‌అండ్‌బి అతిథిగృహం వద్ద నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 28మందికి 35.21లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదప్రజల అత్యవసరవైద్యసేవలకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు తన సహాయనిధినుండి నిధులు మంజూరు చేస్తున్నారని వెల్లడించారు. అత్యతవసరసమయాల్లో అనారోగ్యానికి గురైన పేదప్రజలు మనరాష్ట్రంలో, ఇతర రాష్ట్రంలోని కార్పోరేట్‌వైద్యశాలల్లో వైద్యచికిత్సలు పొందితే ఆయా కుటుంబాలకు సిఎంసహాయనిధి నుండి ఒక్కోకుటుంబానికి లక్షలాది రూపాయల ఆర్థికసాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా నిధులు మంజూరుచేస్తూ ఆయా కుటుంబాలకు అందిస్తున్నారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోనే కూటమి ప్రభుత్వం ఏర్పడిననాటినుండి నేటి వరకు 565మందికి 5.72కోట్ల రూపాయల సిఎంసహాయనిధి నుండి నిధులు మంజూరు చేశారని రామనారాయణరెడ్డి వెల్లడించారు. పేదల సంక్షేమంతోపాటు వారి ఆరోగ్యభద్రతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని, మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, తహశిల్దారు పి.పద్మజాకుమారి, సోమశిల ప్రాజెక్టుకమిటీ చైర్మెన్ వేలూరు కేశవచౌదరి, శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మెన్ కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్



గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ అబ్బూరు రమేష్‌నాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు నున్నా సంతోష్‌కుమార్, మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, మర్రిపాడు మండల టిడిపి అధ్యక్షుడు దేవరాల గంగాధర్ యాదవ్, నియోజకవర్గ తెలుగుదేశం సీనియర్ నాయకుడు కేతా విజయ భాస్కర్‌రెడ్డి, పట్టణ ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, జిల్లా తెలుగురైతు కార్యదర్శి మద్దినేని నారాయణ, చేజర్ల నాయకుడు చీర్ల వెంకటేశ్వర్లు, సంగం మండల నాయకుడు రవికుమార్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరాభాస్కర్‌రెడ్డి, షేక్ గౌస్‌బాషా, పొడమేకల పెంచలయ్య యాదవ్, కొప్పోలు రమాదేవి, మహబూబ్‌బాషా, మాదాల శ్రీనివాసులునాయుడు, గంధళ్ళ వేణు, దగ్గుమాటి శివకోటారెడ్డి, నాయకులు చెరుకూరు పద్మావతమ్మ, యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, కొండ్రెడ్డి రమణారెడ్డి, షేక్ ఖాజావలి, కొప్పోలు చిన్నపురెడ్డి, వల్లూరు వెంకట రమణారెడ్డి, పచ్చా పిచ్చయ్య నాయుడు, ఎంపిడివో పి.రఫీఖాన్, ఇరిగేషన్ ఈఈ రవి, పలువురు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీవర్స్‌కాలనీ రోడ్లకు వీడనున్న గ్రహణం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో పట్టణంనుండి నెల్లూరుపాళెం మార్గంలో ఉన్న వీవర్స్‌కాలనీ అనాదిగా సమస్యలతో సతమతమవుతున్నా పాలకులెవ్వరూ పట్టించుకోవడం లేదని వారంతా వాపోతుండగా మంగళవారం రాష్ట్రదేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించి రోడ్లు వేసేందుకు హామీ ఇచ్చారు. దాంతో ఈరోడ్లకు గ్రహణం వీడిపోనుందని కాలనీవాసులు అభిప్రాయ పడుతున్నారు. వెంటనే రోడ్లను సిసిరోడ్లుగా మార్చేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ప్రస్థుతం పట్టణానికి మంజూరైన నిధుల్లో ఈకాలనీకి కొంతమేరకు కేటాయిస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈకాలనీ వరదలసమయంలో మాత్రం అందరికీ కన్పిస్తుంటుంది. ఇటీవల తుఫాన్, వరదల సమయంలో ఈకాలనీ నీటమునిగిందని, దాంతో అధికారులు, ప్రజాప్రతినిధులు పరుగులుతీసి నానా హడావిడి చేశారు. లోతట్టు ప్రాంతంలో సరైన రోడ్లు, సైడుకాలనీలు నిర్మించాలన్న తలంపు లేకుండా ఏదో ఆ వరదలసమయంలో రెండురోజులు హడావిడి చేసి వెళుతుంటారని వారంతా నిష్టూరం వ్యక్తం చేస్తున్న విషయం సూర్య పాఠకులకు విధితమే. ఇన్నాళ్ళు వారి సమస్యలు పరిష్కారం కాకపోగా మంత్రి ఆనం స్వయంగా పరిశీలించి రోడ్లు, సైడుకాలువల నిర్మాణాలకు హామీ ఇవ్వడంతో వారంతా సంబరపడుతూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# మర్రిపాడులో రైతన్న మీకోసం కార్యక్రమం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలకేంద్రంలోని సచివాలయంలో రైతన్న మీకోసం కార్యక్రమం మంగళవారం ఆత్మకూరు ఏఎంసి చైర్మన్ జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఇంటింటికి తిరిగి రైతన్న మీకోసం కరపత్రాలను రైతులకు అందజేసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఐదేళ్లలో రైతులను రాజులుగా చేసేందుకు ప్రభుత్వం ఐదు విధానాలతో అమలు చేయుచున్న కార్యాచరణ వివరాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, మద్దతు ధర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు గుర్రం నాగేశ్వరరావ్, మర్రిపాడు టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాటకొండ వెంకటసుబ్బయ్య మండల రైతు సంఘం ఉపాధ్యక్షులు మాలపాటి వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు రావు మండల వ్యవసాయ అధికారి, ఎన్.కవిత, మండల విస్తరణ అధికారి కె.వెంకటేశ్వర్లు, సిపిఎం ఆంధ్రప్రదేశ్ జిల్లా రైతు సంఘం నాయకులు మూలి వెంగయ్య, టీడీపీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# సీపీఎం ఆధ్వర్యంలో మర్రిపాడులో నిరసన



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడులోని నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకోను నిర్వహించారు. సీపీఐ(ఎం) జిల్లా నాయకుల పిలుపు మేరకు సిపిఐ(ఎం) కార్యకర్త పెంచలయ్య హత్యకు నిరసనగా మర్రిపాడు శాంతియుత ర్యాలీనీ కూడా చేశారు. గంజాయి, మాదకద్రవ్యాల మాఫియాలను అరికట్టి యువతను కాపాడాలని డిమాండ్ చేశారు. పెంచలయ్య మృతిపై నిరసన తెలుపుతూ మర్రిపాడు ప్రధాన బస్టాండ్‌లో గంజాయి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జిల్లాలో విచ్చలవిడిగా గంజాయి విక్రయిస్తున్న వారిని కఠినంగా శిక్షించి గంజాయి రహిత జిల్లాగా పోలీసులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారిని నిర్బంధించడంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జాతీయ రహదారిపై నిరసన తెలియజేసిన సీపీఐ సీపీఎం పార్టీ నాయకులు నిలువరించి జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు సాగేటట్టు పోలీసులు తగు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మూలివెంగయ్య, శ్యామలమ్మ, రహంతుల్లా, సూర్యనారాయణ, బత్తల రత్నయ్య, ప్రమీల, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు కే.పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెంచలయ్య హత్యకు నిరసనగా సీపీఎం బంద్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా నాట్యమండలి కళాకారుడు, సీపీఎం పార్టీ యువ నాయకులు కే.పెంచలయ్య హత్యకు నిరసనగా సీపీఎం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు స్థానిక పార్టీ నాయకులు మంగళవారం ముత్తుకూరు మండల కేంద్రంలో బంద్ పాటించారు. ఈ సందర్భంగా పలుచోట్ల బంద్ నిర్వహించారు. గంజాయి ముఠా చేతిలో ప్రాణాలు కోల్పోయిన పెంచలయ్య మరణం చాలా బాధాకరమని ఆ పార్టీ నాయకులు వ్యాఖ్యానించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీస్ శాఖ బందోబస్తు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గడ్డం అంకయ్య, నక్కా రాధయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు కౌశలం ఆన్‌లైన్ పరీక్షల పరిశీలన

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నిరుద్యోగ యువతలో నైపుణ్యం పెంపు ఉపాధి కల్పన కొరకు కౌశలంపేరుతో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ పరీక్షలను మంగళవారం ఎంపీడీవోకే శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కౌశలం కార్యక్రమానికి సంబంధించి డిసెంబర్ 2వ తేదీ నుండి 6 వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ వార్డు సచివాలయ పరిధిలోని నిరుద్యోగుల వివరాలను మొబైల్ యాప్ ద్వారా సచివాలయ సిబ్బంది సేకరించడం జరిగింది. వీరికి ఉపాధి కల్పన లక్ష్యంగా వీరిలోని సామర్థ్యాన్ని గుర్తించుటకు సచివాలయం పరిధిలోనే ఆన్‌లైన్ ద్వారా పరీక్షలు నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూలు జారీ చేయడం జరిగింది. డిసెంబర్ 2వ తేదీ నుండి 6వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు, 3 గంటల నుండి 4 గంటల వరకు రెండు స్లాట్లలో ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వింజమూరు మండలంలోని 11 సచివాలయాలలో ప్రతి రోజు సచివాలయంకి ఇద్దరు చొప్పున 5 రోజులలో 110 మందికి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



వింజమూరు 2, వింజమూరు 4 సచివాలయాలలో జరుగుచున్న పరీక్షను పరిశీలించారు. సచివాలయంలోని కంప్యూటర్ల ద్వారా నిరుద్యోగులు ఈ పరీక్షకు హాజరై తమ ప్రతిభను గుర్తించిన పిమ్మట వీరికి వివిధ ఫ్లాట్ ఫార్మ్‌లలో ఉపాధి కల్పించుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ సందర్భంగా నిరుద్యోగులు పరీక్షకు హాజరై, రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారనీ తెలిపారు.

# తలస్సేమియా బాధిత చిన్నారులకు చేయూత



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో మంగళవారం రెడ్‌క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్‌ను కావలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సీనియర్ సహాయకులు ఒగ్గు సుజల్ కుమార్, గ్రీన్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు వేమూరు గాయత్రి, విశ్రాంత ఉపాధ్యాయులు సీతారామయ్య, మార్కండేయలు సందర్శించి, అక్కడ రక్తమార్పిడి చేయించుకుంటున్న తలసేమియా బాధిత చిన్నారులతో, వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నిర్వాహకులు వారి చేతుల మీదుగా చిన్నారులకు మందులు, పౌష్టిక ఆహారం, భోజనం పొట్లాలు అందజేశారు. ఈ సందర్భంగా ఒగ్గు సుజల్ కుమార్ మాట్లాడుతూ.. తాను కొంతమంది చిన్నారులను దత్తత తీసుకుని వారికి ప్రతీనెలా అయ్యే మందులు, పౌష్టిక ఆహారం కొరకు అయ్యే ఖర్చు భరిస్తానని ప్రకటించారు. విశ్రాంత ఉపాధ్యాయులు సీతారామయ్య, మార్కండేయలు చిన్నారుల ఖర్చు నిమిత్తం తమ పెన్షన్ నుండి ప్రతీనెలా కొంతమంది మొత్తం అందజేస్తామని తెలుపగా, గ్రీన్ హాండ్స్ అధ్యక్షురాలు వేమూరి గాయత్రి తమ సంస్థ సభ్యుల నుండి ఆర్థిక సహకారంతోపాటు తలసేమియా బాధిత చిన్నారుల కోసం శిబిరాలు నిర్వహించి రక్తం సేకరిస్తానని హామీ ఇచ్చారు. వారిని రెడ్ క్రాస్ బాధ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తలసేమియా ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ పామూరు శ్రీధర్, కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, చైర్మన్ డి.రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె.హరినారపరెడ్డి, పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్, జిల్లా పాలకమండలి సభ్యులు కె.శ్రీహరిరెడ్డి, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ గాదిరెడ్డి హరనాథ్, విశ్రాంత యంఈఓ కల్లయ్య, బోరెడ్డి రజని, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల సంరక్షణ చట్టం కఠినంగా అమలు చేయాలి

## దళిత సంఘర్షణ సమితి ఎస్.మల్లీ

**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో తల్లిదండ్రుల సంరక్షణ కోసం ఉన్న చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లీ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో తల్లిదండ్రులు రాస్తున్నాం రాయించుకొని తల్లిదండ్రులను బయట గెంటేస్తున్నారని, పొలాలు, స్థలాలు రిజిస్ట్రేషన్ చేయించుకుని కుమారులు, కోడలు, తల్లిదండ్రులు బయటికి గెంటి వేస్తున్నారని తెలిపారు. ఇది సామాజిక సమస్య అయినదని రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం ఆస్తులు తమ పిల్లల పేరు మీద రాయించుకోవడం తదనంతరం ఇంటి నుంచి ఎన్టీఆర్ చేస్తున్నారని వారు తెలిపారు. సమాజంలో యాజకులుగా మారుతున్నారని, అలాంటి వారి పట్ల తల్లిదండ్రుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం నేరం నిర్ధారణ అయితే పది సంవత్సరాల శిక్ష ఉందని తెలిపారు. ఈ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని తెలిపారు. వృద్ధులైన ముక్కు సుబ్బారావు తన కుమా



రుడు ముక్కు సుకుమార్ ఇల్లు వ్రాయించి ఇవ్వలేదని పెట్రోల్ పోసి తగల బెట్టాడని తెగల పెడతానని బెదిరిస్తున్నారని తెలిపారు. జిల్లాలో అనేకమంది రోడ్లు పాలవుతున్నారని, ఈ విషయాన్ని పై కలెక్టర్‌కు అర్జీ రూపంలో ఇవ్వడం జరిగిందని, చట్టాన్ని అమలు చేస్తామని ఆర్డీఓకి అప్పీల్ చేయాలని తర్వాత తన వద్దకు తీసుకురావాలని కలెక్టర్ తెలిపారని తెలిపారు. కార్యక్రమంలో కే.నరసింహారావు, హరిబాబు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజవకర్గ వైసీపీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సూచన మేరకు మంగళవారం మండల పరిధిలోని గండిపాలెం, వెంగలరావు నగర్, దుంపవారిపల్లి, అప్పసముద్రం, వెంకట్రావ్ పల్లి, దుర్గంపల్లిలలో వైసీపీ నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని



చేపట్టారు. ఈ కార్యక్రమం లో వైసీపీ కన్వీనర్ కొండా రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం 17 ప్రభుత్వ మెడికల్ వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం దారుణమని, వెంటనే ప్రైవేటీకరణను నిలిపి పేద, మధ్యతరగతి పిల్లలకు వైద్య విద్యను దగ్గర చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్నాలోచిత నిర్ణయం ను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మోడీ రామాంజనేయులు వైసీపీ నాయకులు నారాయణరెడ్డి, సర్పంచ్ తిరుపతి, మాజీసర్పంచ్‌లు మహమ్మద్ ఖాజా, కాకర్ల అబ్దుల్, బాష, తిరుపతి, రియాజ్, ఏసీ సెల్ నాయకులు ఉన్నేమోదుల గురవయ్య, కారుదుంప రమణయ్య, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్లో ఉన్నా.. పింఛన్ సొమ్ములు అందజేశారు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అనారోగ్యం బారిన పడి శ్వాస కోశ వ్యాధితో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటూ ఉంటున్న పింఛన్ లబ్ధిదారు డైన పట్రా చెంచయ్యకు పంటపాలెం గ్రామ పంచాయతీ ఉన్నతాధికారులు ఈనెల పింఛన్ సొమ్మును హాస్పిటల్‌కు వెళ్లి అందజేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి చలపతి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనారోగ్యంతో ఉన్న ఆయనకు పింఛన్ నగదు ఇచ్చి ఆరోగ్యం ఎలా ఉంది త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్పిటల్‌కు నేరుగా పంచాయతీ కార్యదర్శిని పంపించి పింఛన్ సొమ్ములు ఇచ్చినందుకు లబ్ధిదారుడు ధన్యవాదాలు తెలిపారు.

# జీఎఫ్‌ఎల్‌ఎన్ పరీక్షను పరిశీలించిన ఎంపీడీఓ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో జీఎఫ్‌ఎల్‌ఎన్ యాప్ ద్వారా విద్యార్థులకు నిర్వహిస్తున్న పరీక్షలను స్థానిక ఎంపీడీవో కే.శ్రీనివాసులు రెడ్డి పరిశీలించారు. మంగళవారం వింజమూరు నడిమూరులోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షలను ఎంపీడీవో తనిఖీ చేశారు. ప్రైమరీ స్థాయిలో ఉన్న విద్యార్థులను కంప్యూటర్‌లో నైపుణ్యం పెంపొందించేందుకు ఈ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టెక్నాలజీ యుగంలో విద్యార్థులను ఆదిశగా పయనించేందుకు, కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు, ఎంపీడీఓ శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. ఎంఈఓలు మధుసూదన్ రెడ్డి, మరియు పోలుబోయిన రమేష్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక యాప్ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉపాధ్యాయులు శేషయ్య, సీఆర్పీ జలీల్, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలోని నడిమూరు ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని స్థానిక ఎంపీడీవో కే.శ్రీనివాసులురెడ్డి మంగళవారం మధ్యాహ్నం పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనాన్ని రుచి చూశారు. భోజనం నిర్వహణ పట్ల ఎంపీడీఓ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వము విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు విద్యార్థులు ఎప్పటికప్పుడు మారుతున్న సాంకేతికతను అందుకొని తమ సృజనాత్మకతను తెలుసుకుంటూ ఉత్తమ ఫలితాలను పొందుతూ తమ జీవితాన్ని బంగారుమయం చేసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు. మీ కృషియే మీ జీవితానికి బంగారు బాటలు వేస్తుందని ఆయన తెలిపారు విద్యార్థులు ఇష్టంతో కష్టపడి తమ విద్యాభ్యాసం కొనసాగించాలని అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య ఉపాధ్యాయులు శేషయ్య సిఆర్పి జలీల్ తదితరులున్నారు.

# కూలిన ప్రహరీ గోడ.. భయాందోళనలో విద్యార్థులు



వింజమూరు, మేజర్‌న్యూస్ : వింజమూరు పట్టణ పరిధిలోని పాతూరు ఆనందలహరి పాఠశాల ప్రహరీ గోడ ఆదివారం సాయంత్రం కురుస్తున్న వర్షాల వల్ల కూలిపోయింది దీంతో విద్యార్థులు భయాందోళన గురవుతున్నారు. ప్రహరీ గోడ పడిపోవడంతో పందులు గేదెలు, కుక్కలు మేకలు పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశించడంతో విద్యార్థులు భయాందోళనతో బిక్కు బిక్కుమంటూ చదువులు సాగిస్తున్నారు. పందులు తరగతి గదుల వరకు చేరుకుంటున్నాయని ప్రాంగణమంతా దుర్వాసన వెదజల్లుతుందని స్వచ్ఛమైన విద్యాలయాలుగా ఉండాల్సిన బదులు ఇప్పుడు వ్యాధుల నిలయాలుగా మారే అవకాశం ఉంది. ప్రహరీ కూలిన విషయం ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాసులు ఉపాధ్యాయులు కొండారెడ్డి కలిసి ఎంఈఓకు వినతిపత్రాన్ని అందజేశారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పాఠశాలను పరిశీలించి ప్రహరీగోడల నిర్మించాలని పాఠశాలకు పూర్వవైభవం కల్పించి విద్యార్థులకు భద్రత కల్పించాలని వారితోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# 33వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపు



**టీడీపీ నాయకులు గిరిధర్ రెడ్డి**

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 33వ డివిజన్ నేతాజీ నగర్ నందు 35లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ పనులను మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలిసి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 33వ డివిజన్ అభివృద్ధికి 3.5 కోట్ల రూపాయల నిధులు కేటాయించామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. 33వ డివిజన్‌లో అధికంగా పేద, సామాన్య ప్రజలు నివసించే ప్రాంతం, వారికి ఉపయోగపడే విధంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్ నిర్మిస్తున్నాము. చిన్న ఫంక్షన్లకు, వారి అవసరాలకు ఈ భవన్ ఎంతో ఉపయోగపడుతుందని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్ళలా భావించి పనిచేస్తున్నామని కూటమి ప్రభుత్వం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో ఎన్నడూ లేని విధంగా రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సారథ్యంలో అభివృద్ధి జరుగుతుందని టీడీపీ నాయకులు గిరిధర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు నెల్లూరు రూరల్ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు మన్నెం పెంచలనాయుడు, జలదంకి సుధాకర్, 33వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు కరణం హాజరత్ నాయుడు, టీడీపీ నాయకులు మేఘనాథ్ సింగ్, తుమ్మల శ్రీనివాసులు నాయుడు, కటారి వెంకటరమణయ్య, అస్లాం, అశోక్, మెట్టు క్రాంతి, రమణయ్య నాయుడు, వెంకటరత్నం, శామ్యూల్ నాని, ఆనంద్, రాజేష్ చౌదరి, చిన్న, మౌలాలి, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దిత్వా తుఫాన్ దెబ్బకు నీట మునిగిన వరి నాట్లు, నారుమడులు

**జలదంకి మండల రైతన్నల ఆవేదన**



జలదంకి, మేజర్‌న్యూస్ : దిత్వా తుఫాన్ ప్రభావంతో జలదంకి మండలం లోని రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండలంలో రైతులు ఇటీవల పోసిన వరి నారుమడులు తుఫాన్ ధాటికి పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో, మళ్లీ పొలంలో విత్తుకోవడానికి కావాల్సిన విత్తనాల కోసం రైతన్నలు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది వారిపై అదనపు ఆర్థిక భారాన్ని మోపనుంది. ఇటీవల వేసిన వరి నాట్లు సైతం పూర్తిగా నీట మునిగాయి. పొలాల్లో నీరు నిలిచి ఉండడంతో, ఈ నాట్లు ఇప్పుడు కుళ్లిపోయే దశకు చేరుకున్నాయి. ఏం చేయాలో తెలియక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. పలు చెరువులు, మేజర్ల కింద ఉన్న వ్యవసాయ పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. చేతికొచ్చే పంట నష్టపోవడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురైన రైతులు, ప్రభుత్వమే తమను ఆదుకోవాలని, నష్ట పరిహారం అందించి సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# పెంచలయ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి : సీపీఎం



నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ : నెల్లూరు రూరల్ మండల కమిటీ సీపీఎం నాయకులు ప్రజానాట్యమండలి కళాకారుడు కామ్రేడ్ పెంచలయ్యను గంజాయి, డ్రగ్స్ మాఫియా హత్య చేయడాన్ని నిరసిస్తూ సీపీఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పొట్టే పాలెం గ్రామం ప్రధాన రహదారిపై వాహనాలను ఆపి బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరి తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్‌లు మాట్లాడుతూ.. రాష్ట్రంలోనూ జిల్లాలోనూ గంజాయి డ్రగ్స్ మాఫియా బారిన పడి అనేకమంది యువతి యువకులు నేడు తమ జీవితాలను బలి చేసుకుంటున్నారని ఈ మహమ్మారిని అరికట్టడంలో నిఘా సంస్థలు పోలీసు వ్యవస్థ పూర్తిగా విఫలమైందని దీనిలో భాగంగానే తమ ప్రాంతంలో ఈ మహమ్మారి బారిన పడకుండా అవగాహన కల్పిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారుడు సీపీఎం నాయకుడు పెంచలయ్యను కన్న బిడ్డల ముందే అతి దారుణంగా మారణ యుధాలతో పొడిచి చంపడం దుర్మార్గమని అన్నారు. ఆ కుటుంబానికి తీరని నష్టం జరిగింది కాబట్టి వారికి 50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గంజాయి డ్రగ్స్ మాఫియా పై వెన్నులో వణుకు పుట్టేలా ఉక్కుపాదం మోపాలని వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు పొట్టే పాలెం చంద్రమౌళి, మండల కమిటీ సభ్యులు ముత్యాల నాగయ్య, ఎడవల్లి రమణయ్య, జానా లక్ష్మీ ప్రసాద్, పాదర్తి మస్తానయ్య, పర్చూరు ప్రభాకర్, అచ్చి అనంతయ్య, పేరత్తూరు నాగరాజు, మరిమేసి కామాక్షయ్య, బద్దిపూడి వెంకటసుబ్బయ్య, పాదర్తి నారాయణ, పాదర్తి మస్తాన్, విరు వూరు వెంకట రమణయ్య, పి.మనోహర్, ఎస్కే అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా దుప్పట్లు పంపిణీ



కావలి, మేజర్‌న్యూస్ : కావలి పట్టణంలో శివనామసుబ్బయ్య కాలనీలో మంగళవారం ఆవులు పట్టణ నివాసులు పోలీస్ కానిస్టేబుల్ అయిన బాబుల్ రమీజా దంపతుల కుమార్తె షేక్. సాఫియా ఎనిమిదవ పుట్టినరోజు సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం దాతలు మాట్లాడుతూ.. వర్షాకాలంగా చలి ఎక్కువగా ఉన్నందువలన ఇటువంటి సమయంలో దుప్పట్లు పంపిణీ చేయడం మంచిదని ఆలోచిస్తూ ఇటువంటి పుట్టిన రోజులు పేదవారి మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు అనంతరం సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సఫియా పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సమస్త అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ.. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రసాదించాలని కోరారు.

## జలదంకిలో వామపక్షాల బంద్ విజయవంతం



జలదంకి, మేజర్‌న్యూస్ : జలదంకిలో మంగళవారం వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన బంద్ విజయవంతమైంది. కే.పెంచలయ్య హత్యకు నిరసనగా సిపిఎం నాయకులు అధిక సంఖ్యలో హాజరై బందును విజయవంతం చేశారు. జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల బ్యాచ్‌ల ఆగడాలు ఎక్కువయ్యాయని అన్నారు. ప్రశ్నిస్తే హత్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు తాళ్లూరి మాలాద్రి మాట్లాడుతూ గంజాయి బ్యాచ్ చేతిలో హత్యకు గురైన కే పెంచలయ్యకు ప్రభుత్వం వెంటనే 50లక్షలు పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించకుండా గంజాయి బ్యాచ్‌ను కూకటి వేళ్లతో సహా పెకలించాలన్నారు. ఈ కార్యక్రమంలో రావి మాల్యాద్రి మాట్లాడుతూ.. గంజాయి మాఫియా జిల్లాలో సామాన్యుల మీదే కాకుండా భద్రతా దళాల మీద కూడా తిరగబడే స్థాయికి ఎదిగిందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు మూతపడ్డాయి. వాహనాల రాకపోకలు కొంచెం సేపు ఆగిపోయాయి. మొత్తం మీద జలదంకిలో జరిగిన బంద్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆంటోనీ బాబు, గడ్డం మాల్యాద్రి, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన కుటుంబాలకు టీడీపీ అన్నదానం



ముత్తుకూరు, మేజర్‌న్యూస్ : ద్విత్వా తుఫాన్ కారణంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో జీవనం కోల్పోయిన గిరిజన కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలిచింది. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆదేశాలతో మండల పార్టీ నాయకత్వం మంగళవారం వందమంది గిరిజనులకు అన్నదానం నిర్వహించింది. చలివేంద్రం గ్రామంలోని తుఫాన్ రక్షిత భవన నందు గిరిజనులు అన్నదానం పొందారు. మండల టీడీపీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పట్టణ అధ్యక్షుడు బొలిగర్ల శ్రీనివాస్ యాదవ్, మండల తెలుగు యువత కమిటీ అధ్యక్షుడు రాగాల శివకృష్ణ, బీసీ నాయకులు నడవడి ముత్యం గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు నీలం మాట్లాడారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలియజేశారు. గిరిజన కుటుంబాలకు సాయం చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పట్టణ సమగ్రాభివృద్ధికి బోలెడు ప్రణాళికలు

● రోడ్లు, డ్రైన్లకు 7.10కోట్లు ● ప్రాధాన్యతాక్రమంలో ప్రగతి ● సీఎంచంద్రబాబు, మంత్రి నారాయణ సహకారం ● మంత్రి ఆనం వెల్లడి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడంతోపాటు ఆత్మకూరు పట్టణ సమగ్రాభివృద్ధికి బోలెడు ప్రణాళికలు రూపొందించామని, ఇప్పటికే బైపాస్‌రోడ్డు విస్తరణ, డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్, వాకింట్‌ట్రాక్స్‌కు 7కోట్లరూపాయలు నిధులు నిధించగా పనులు ప్రారంభమయ్యాయని, ఆత్మకూరు పట్టణంలో, మున్సిపల్ పరిధిలో సిమెంటురోడ్లు నిర్మాణాలకు 5.10కోట్లు, డ్రైనేజి కాలువల నిర్మాణాలకు 2కోట్ల రూపాయలు మంజూరు చేయించానని, ఇది ఆరంభం మాత్రమేనని, ఇంకా చాలా అవసరాలున్నాయని, గుర్తించామని, ప్రాధాన్యతాక్రమంలో అన్నింటికీ నిధులు మంజూరు చేయిస్తానని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆయన పట్టణంలో, మున్సిపల్ పరిధిలో సుడిగాలి పర్యటనజరిపారు. అనంతరం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. ఆత్మకూరు పట్టణ అభివృద్ధి, మౌళిక వసతులు, అవసరాల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణల దృష్టికి తీసుకెళ్ళి వారి సహకారంతో మరింతగా నిధులు సాధిస్తామని ఆనం పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీకి ఇంకా చాలా అభివృద్ధి అవసరమని, ప్రణాళికా బద్ధంగా, ప్రాధాన్యతాక్రమంలో ప్రగతి సాధిస్తామని, ప్రజావసరాలను తీరుస్తామని ఆయన తెలిపారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో తాను నేరుగా పర్యటించి సమస్యలు తెలుసుకున్నానని, ప్రజలనడిగి తెలుసుకున్నానని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీలో ఇంకా జరగాల్సిన అభివృద్ధి చాలా ఉందని, ఆత్మకూరు పట్టణంలో, విస్తరించబడిన ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్లు



లేవని, అన్నింటినీ ఏర్పాటు చేసేలా ఆర్థికవనరులు సమకూర్చుకొని అంచెలంచెలుగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని రామనారాయణరెడ్డి తెలిపారు. ప్రస్తుతం సిసిరోడ్లు, డ్రైన్లకు 7.10కోట్ల రూపాయలు మంజూరు చేయించానని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 7గ్రామాల రహదారులకు డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ 27కోట్ల రూపాయలు మంజూరుచేశారని, టెండర్‌స్థాయిలో ఉన్నాయని, వీర్లగుడిపాడును జాతీయరహదారికి అనుసంధానం చేసేలా బీరాపేరుపై వంతెన నిర్మించేలా 25కోట్ల రూపాయలు మంజూరయ్యాయని ఆనం తెలిపారు. త్వరలో ఈపనులన్నీ ప్రారంభమవుతాయని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని, మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, తహశిల్దారు పి.పద్మజాకుమారి, సోమశిల ప్రాజెక్టుకమిటీ చైర్మెన్ వేలూరు కేశవచౌదరి, శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మెన్ కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ అబ్బూరు రమేష్‌నాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు నున్నా సంతోష్‌కుమార్, మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, మర్రిపాడు మండలటిడిపి అధ్యక్షుడు దేవరాల గంగాధర్ యాదవ్, నియోజకవర్గ తెలుగుదేశం సీనియర్ నాయకుడు కేతా విజయభాస్కర్‌రెడ్డి, పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, జిల్లా తెలుగురైతు కార్యదర్శి మద్దినేని నారాయణ, చేజర్ల తెలుగుదేశం నాయకుడు చీర్ల వెంకటేశ్వర్లు, సంగం మండల తెలుగుదేశం నాయకుడు రవికుమార్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరాభాస్కర్‌రెడ్డి, షేక్ గౌస్‌బాషా, పొడమేకలపెంచలయ్యయాదవ్, కొప్పోలు రమాదేవి, మహబూబ్‌బాషా, మాదాల శ్రీనివాసులునాయుడు, గంధళ్ళ వేణు, దగ్గుమాటి శివకోటారెడ్డి, తెలుగుదేశం నాయకులు చెరుకూరు పద్మావతమ్మ, యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, కొండ్రెడ్డి రమణారెడ్డి, షేక్ ఖాజావలి, కొప్పోలు చిన్నపురెడ్డి, వల్లూరు వెంకటరమణారెడ్డి, పచ్చా పిచ్చయ్యనాయుడు, ఎంపిడివో పి.రఫీఖాన్, ఇరిగేషన్ ఈఈ రవి, పలువురు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం నేడు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలంలోని గుండె మడగల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం బుధవారం నిర్వహించబడుతుందని మండల వ్యవసాయ అధికారి ఏ.వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొని రైతుల నికర ఆదాయం పెరుగుటకు వర్క్ షాప్ నిర్వహిస్తారన్నారు. వ్యవసాయ సాంకేతిక సుస్థిరా, సమగ్ర వ్యవసాయ ప్రణాళిక చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పాఠశాలలలో ఖాళీగా వున్న ఉపాధ్యాయ పోస్టులలో తాత్కాలిక ప్రాతిపదికన అకడమిక్ ఇన్ స్ట్రక్టర్‌ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారులు తిరుపతయ్య, ధనలక్ష్మిలు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని నందవరం ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ ఒక పోస్టు, కంపసముద్రం ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ ఒక పోస్టు, పొంగూరు ఉన్నత పాఠశాలలో ఎస్‌జీటీ ఒక పోస్టు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఈ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు వారి దరఖాస్తు ఫారాలను ఈనెల 5వ తేదీ మధ్యాహ్నం 2గంటల లోపల మండల విద్యాశాఖ కార్యాలయంలో అందజేయవల సిందిగా వారు కోరారు. ఎంపికైన వారికి స్కూల్ అసిస్టెంట్ పోస్టుకు 12,500, ఎస్‌జీటీ పోస్టుకు 10000 వంతున గౌరవ వేతనాన్ని చెల్లించనున్నట్లు తెలిపారు.

## నేడు గంధమహొత్సవం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** హైదరాబాదుకు చెందిన హజరత్ ఖాజా అబుల్హైజా మహ్మదాలిది వజూది షంషీ వారి గంధమహొత్సవాన్ని ఉదయగిరిలో బుధవారం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆస్థాన-ఎ-ఖాదరియా నిర్వాహకులు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గంధం ఆస్థాన నుంచి బయలుదేరి పట్టణ పురవీధుల్లో ఊరేగింపుగా చేపట్టి అనంతరం ఆస్థానాకు చేర్చడం జరుగుతుందన్నారు. రాత్రికి మహఫిలే సమా కార్యక్రమం ఉంటుందన్నారు. కావున భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

## నేడు 'రైతన్న మీకోసం' కార్యక్రమం

### మండల కన్వీనర్ మునగాల తిరుములరెడ్డి పిలుపు

**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకిలోని రైతు సేవా కేంద్రం-1లో బుధవారం రైతన్న మీకోసం-అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జలదంకి మండల కన్వీనర్ మునగాల తిరుముల రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిరుములరెడ్డి మాట్లాడుతూ.. రైతన్న మీకోసం-అన్నదాత సుఖీభవ' కార్యక్రమానికి ఉదయగిరి ఎమ్మెల్యే



కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. మండలంలోని కూటమి నాయకులు అందరూ తప్పకుండా పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అలాగే వర్క్‌షాప్‌లో వ్యవసాయ సాంకేతిక సుస్థిరత, సమగ్ర వ్యవసాయ ప్రణాళికలపై చర్చించనున్నట్లు మండల కన్వీనర్ వివరించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మత్తు పదార్థాల నుండి విద్యార్థులను కాపాడండి




**కావలి, మేజర్‌న్యూస్ :** గంజాయి డ్రగ్స్, మత్తు పదార్థాల నుండి విద్యార్థులను యువకులను కాపాడాలని జిల్లా బందులో భాగంగా మంగళవారం కావలి పట్టణంలో అన్ని స్కూళ్లల్లో, కాలేజీల్లో తిరిగి, బంద్ నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సునీల్ మాట్లాడుతూ. గంజాయి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడి నందుకు నెల్లూరులో ఒక కామ్రేడ్ని చంపడం దుర్మార్గం నెల్లూరులో డ్రగ్స్ ముఠాలను అరికట్టాలి. అవసరమైతే పెంచలయ్యను చంపిన వ్యక్తులను ఎన్‌కౌంటర్ చేయాలని జిల్లావ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి ముఠాలను అరికట్టేందుకు పోలీసు నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా సభ్యులు ఖాదర్, మస్తాన్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం కార్యకర్త హత్యకు నిరసనగా బంద్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో సిపిఎం కార్యకర్త పెంచలయ్య హత్యకు నిరసనగా జిల్లా కమిటీ పిలుపుమేరకు సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మకూరులో బంద్ నిర్వహించారు. గంజాయికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న పెంచలయ్యను గంజాయిముఠా దారుణంగా కత్తులతో తరిమితరిమి పొడిచి హత్యచేశారని, అందుకు నిరసనగా తాము బంద్ నిర్వహిస్తున్నామని సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు పేర్కొన్నారు. సిపిఎం నాయకులు, అనుబంధసంఘాల నాయకులు, కార్యకర్తలు ఉదయాన్నే పట్టణంలో పర్యటించి వాహనాలను నిలిపివేశారు. విద్యాసంస్థలను మూయించారు. బంద్‌ను పర్యవేక్షిస్తుండగా పోలీసులు అడ్డుకోగా ఇరువురిమధ్య వాగ్వివాదం జరిగింది. అనంతరం 10గంటలకల్లా బంద్‌నిర్వాహకులు విరమించుకున్నారు. దాంతో వాహనాలు యధావిధిగా తిరుగగా కార్యాలయాలు, విద్యాసంస్థలు యధావిధిగా పనిచేశాయి. కాగా ఈసందర్భంగా సిపిఎం నాయకులు డేవిడ్‌రాజు మాట్లాడుతూ.. ఈప్రభుత్వ హయాంలో హత్యలు, అరాచకాలు, ఇసుకదందాలు అత్యధికమయ్యాయని విమర్శించారు. పోలీసులు సక్రమంగా స్పందించడంలేదని, అఘాయిత్యాలను నిరోధించడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, అనుబంధ సంఘాల నాయకులు ఆత్మకూరు నాగయ్య, జి.వి.శివప్రసాద్, ఎం.పుల్లయ్య, షేక్ సంధాని, ఆళ్ళ హజరత్తయ్య, ఎం.నాగేంద్ర, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో ఖాళీగా ఉన్న ఐదు అకడమిక్ ఇన్ స్ట్రక్టర్స్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంఈవో కార్యాలయంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ.. మూడు ఉర్దూ, రెండు స్కూల్ అసిస్టెంట్ ఎస్జీటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈనెల 5వ తేదీలోపు ఎంఈవో కార్యాలయంలో అభ్యర్థులు దరఖాస్తులు అందజేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల అర్హతలు పరిశీలించి 6న ఎంపిక చేసి 8వ తేదీన విధులకు హాజరు కావాల్సి ఉందన్నారు. కావున అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు.

# వామపక్షాల ఆధ్వర్యంలో హత్యకు నిరసనగా రాస్తారోకో

**కావలి, మేజర్‌న్యూస్ :** సీపీఎం నాయకులు కామ్రేడ్ కే.పెంచలయ్య హత్యకు నిరసనగా వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు నెల్లూరు జిల్లా బందు పిలుపులో భాగంగా మంగళవారం విద్యా సమస్యలన్నీ బందు చేశారు. కావలి ఏరియా వైద్యశాలలో వామపక్ష పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనగా బయలుదేరి కోర్టు దగ్గర శివాజీ సెంటర్ మీదుగా తిరిగి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌కు ప్రదర్శనగా చేరుకుంది. అక్కడ రాస్తారోకో, మానవహారం నిర్వహించారు. ట్రాఫిక్ ఇరువైపులా స్తంభించి వాహనాలు భారీగా రాకపోకలు అంతరాయం ఏర్పడింది సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నాయకులు కొప్పర్తి, నాగరాజు సీపీఐ ఎంఎల్ నాయకులు లక్ష్మారెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు జి.వెంకటేశ్వర్లు, పిడిఎస్సి మాజీ నాయకులకు భాస్కర్ మాట్లాడుతూ . రాష్ట్రంలో రాజకీయ పార్టీలు కోమటి కూటమిగా ఏర్పడి పరిపాలిస్తుంటే నెల్లూరు జిల్లాలో మాత్రం సూపరి హత్యల నేరస్తులు, డ్రగ్ మాఫియా, డాన్లు, రాజకీయ పార్టీలు నాయకులు ప్రభుత్వ పోలీసులు కూటమిగా ఏర్పడి డ్రగ్స్ గంజాయిలను అరికడుతూ, ఉన్న ప్రజాస్వామిక వాదులను ప్రజా కళాకారులను హత్యలు చేస్తూ అరాచకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. నెల్లూరులో సిపిఎం కార్యకర్త ప్రజా కళాకారుడు కామ్రేడ్ పెంచలయ్య ను గంజాయి మూక హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆయనకు జోహార్లు అర్పించారు. యువత ని ప్రజలను చైతన్య పరిస్థితి గంజాయి మూక పథకం ప్రకారం సుపారితో హత్య చేయించారని, ఇలాంటి మూకలను కఠినంగా శిక్షించాలని కోరారు.




కూటమి ప్రభుత్వం అధికారంలో లేనప్పుడు గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవాలు రాష్ట్రంలో లేకుండా చేస్తామని చెప్పిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత చూసి చూడనట్లుగా ఉందని దీనివలన గంజాయి అమ్మకాలు విచ్చలవిడిగా ఉన్నాయని ఆరోపించారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన జరిగే వరకు గతంలో జరిగిన సారా పోరాటంలాగా పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.వెంకయ్య, పి.తిరుపాల్ వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, జి.మధుసూదన్ రావు, సిపిఎం నాయకులు పి.బోస్, డి.దర్గాబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు చేవూరు కిరణ్ చేవూరు వరప్రసాద్, ఎస్ఎఫ్ఐ నాయకులు పి.వినిల్, ఎస్కే అహ్మద్, డివైఎఫ్ఐ నాయకులు కే.చెన్నయ్య, మహిళా సంఘం నాయకులు ఎం.శైలజ, ఎస్కే షబీర, సమీమాలు పాల్గొన్నారు.

# పెంచలయ్య హత్యకు నిరసనగా బంద్




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రజా నాట్యమండలి కళాకారుడు, సీపీఎం పార్టీ యువ నాయకులు పెంచలయ్య హత్యకు నిరసనగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు స్థానిక సీపీఎం పార్టీ నాయకులు మంగళవారం మండల కేంద్రంలో బంద్ పాటించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు కాకు వెంకటయ్య, కోడె రమణయ్య మాట్లాడుతూ.. గంజాయి ముఠా చేతిలో ప్రాణాలు కోల్పోయిన పెంచలయ్య మరణం చాలా బాధాకరమని ఆ పార్టీ నాయకులు వ్యాఖ్యానించారు.గంజాయి ముఠాను అరికట్టి ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. పెంచలయ్య మృతికి కారకులపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పాత పంచాయితీ బస్టాండ్‌లో బంద్ పాటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీస్ శాఖ బందోబస్తు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎంపిటిసి కాకు విజయమ్మ, కామాక్షమ్మా, ఫార్దినబాషా, గడ్డం ఏడుకొండలు నాయబ్, తిరుపతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు నీట మునిగి వలస కూలీ మృతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉపాధి కోసం పొట్ట చేతపట్టుకొని రాష్ట్రాలు దాటి వచ్చాడు. పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వంటకు నిత్యావసర వస్తువులు తెచ్చుకునేందుకు పక్కనే ఉన్న గ్రామానికి తోటి కూలీతో కలిసి వెళ్లాడు. ఆ గ్రామ సమీపంలో ఉన్న జలాశయాన్ని చూసేందుకు వెళ్లి ప్రమాదశాత్తు నీటిలో పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటన మండలంలోని గండిపాళెం జలాశయం వద్ద మంగళవారం చోటుచేసుకొంది. వివరాల మేరకు.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం గోరఖపూర్ జిల్లా సగన్వ గ్రామానికి చెందిన సౌరబ్ కుమార్(24), ఆనోస్‌లు ఉపాధి కోసం బెంగుళూరు వచ్చి అక్కడ పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ తరుణంలో బెంగుళూరులో స్థిరపడ్డ వరికుంటపాడు మండలం గువ్వాడి గ్రామానికి చెందిన ప్రసాదరావు ఇంటికి పెయింటింగ్ చేసేందుకు అతని వద్ద పని చేస్తున్న, గండిపాళెం గ్రామానికి చెందిన బెంజిమన్, వారిద్దరు కలిసి వారం రోజుల క్రితం వచ్చి పనులు చేస్తున్నారు. ఈ తరుణంలో మంగళవారం నిత్యావసర వస్తువుల కోసం గండిపాళెం గ్రామానికి వారు ముగ్గురు వచ్చారు. కొనుగోలు అనంతరం సమీపంలో ఉన్న జలాశయాన్ని ఒకసారి చూసొద్దామని వెళ్లారు. మెట్ల దారి గుండా జలాశయం దిగువభాగంలో నీటి వద్దకు వెళ్లారు. సౌరభుమార్ తన చేతులకున్న పెయింట్ను శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయాడు. అతని వెంటవెళ్లిన వారు కేకలు వేయడంతో అక్కడే ఉన్న మత్స్యకారులు అక్కడికి పరుగులు తీసి నీటిలో దిగి గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకుండాపోయింది. జలాశయం నీటి లోతు అధికంగా ఉండడంతో మృతదేహం ఆచూకీ లభ్యం కాలేదు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ శ్రీను తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎఫ్ఎల్ఎన్ సర్వేను పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు మంగళవారం మాసాయిపేట మెయిన్ పాఠశాల నందు జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు చదివే విద్యార్థిని విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్ సర్వే నిర్వహించబడుతుందని ఈ ఫౌండేషనల్ లిట్రసి న్యూమెర్సి సర్వేకు ఇన్స్ట్రక్టర్లుగా సిఆర్ఎంటిలను, డైట్ స్టూడెంట్స్‌ను, క్లస్టర్ టీచర్లను నియమించడం జరిగిందని తెలియజేశారు. ఎఫ్ఎల్ఎన్ సర్వేను సమర్థవంతంగా ఉదయం 9 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పాఠశాలలలో త్వరితగతిన పూర్తి చేయాలని ఇన్స్ట్రక్టర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుంధతి ఉపాధ్యాయిని జి.అనురాధ, సిఆర్ఎంటి ఎస్కే హాజీర పాల్గొన్నారు.

# గ్రహణం వీడనున్న నల్లపురెడ్డిపల్లి రోడ్డు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలో నల్లపురెడ్డిపల్లిరోడ్డుగా పిలువబడే మూడు గ్రామాల రహదారి దశాబ్దకాలంగా ప్రజలకు నరకం చూపుతున్న విషయం సూర్య పాఠకులకు విధితమేకాగా ఆరోడ్డుకు గ్రహణం వీడనుంది. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి మంగళవారం విలేకరుల సమావేశంలో ఆత్మకూరు-బట్టేపాడు రోడ్డునుండి నల్లపురెడ్డిపల్లి, మురుగుళ్ళలమీదుగా కనుపూరుపల్లి వరకు ఉన్న రోడ్డు నిర్మాణానికి 5కోట్ల రూపాయలు మంజూరు చేయించామని ప్రకటించారు. టెండర్ ప్రక్రియ అనంతరం పనులు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. ఈరోడ్డు అడుగడుగునా పెద్ద గుంటలు పడి తీవ్ర అసౌకర్యంగా ఉంది. కనుపూరుపల్లి, మురుగుళ్ళ, నల్లపురెడ్డిపల్లి గ్రామాల ప్రజలు ఈరోడ్డు పై ప్రయాణం చేయడం అత్యంత ఇబ్బందికరంగా ఉంటోంది. ఈమూడు గ్రామాల వారు దశాబ్దకాలంగా తమ వేదనను వినిపిస్తూనే ఉన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు తమ అవస్థలు వివరిస్తూనే ఉన్నారు. కాగా రెండేళ్ళక్రితం ఈరోడ్డుకు మరమ్మత్తులు అంటూ జెసిబితో రోడ్డును పెకలించారు. దాంతో గుంటలకాస్తా తీవ్రమై మరింత ఇబ్బందికరంగా మారింది. ద్విచక్రవాహనకారులు మరింతగా ఇబ్బందిపడుతున్నారు. ఆమార్గంలో బస్ లేకపోగా ఆటోలు అధికంగా నడుస్తుంటాయి. ఆటోల డ్రైవర్లు, అందులో పయనించే ప్రయాణీకుల అవస్థలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. ఎన్నికల సమయంలో ఆగ్రామాలకు ఏ ప్రతినిధి వచ్చినా తమ రోడ్డు దుస్థితి, తమ అవస్థలు వివరిస్తూనే ఉన్నారు. ఆసమయంలో వారు హామీలివ్వడమే తప్ప రోడ్డుకు మరమ్మత్తులు మాత్రం చేయడంలేదు. దాంతో ఎంతకాలం తమ అవస్థలు అని వారు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి ప్రదాతగా నాడునేడు పేరుగాంచిన రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈరోడ్డుపై దృష్టిసారించారు. 5కోట్లరూపాయలు నిధులు మంజూరుచేయించారు. దాంతో తమ రోడ్డు దుస్థితికి గ్రహణం వీడనుందని, నిధులు మంజూరుచేయించిన మంత్రి ఆనం



రామనారాయణరెడ్డికి మురుగుళ్ళ, కనుపూరుపల్లి, నల్లపురెడ్డిపల్లి గ్రామాల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## 5న మెగా పీటీఎం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 5న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల(మెగా పీటీఎం) సమావేశం నిర్వహించనున్నట్లు ఎంఈవో-2 టీ.శ్రీనివాసులు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొంటారన్నారు. సమావేశంలో విద్యార్థుల ప్రగతి నివేదికలు అందజేయడంతోపాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం, పాఠశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. అలాగే మనబడి-మన భవిష్యత్తు నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను ప్రధానోపాధ్యాయులు లీప్ యాప్లో నమోదు చేయాలని సూచించారు.

# ఈజీ లోన్ మేళాను సద్వినియోగం చేసుకోండి

▶ **మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్**



**కావలి, మేజన్‌న్యూస్ :** టిట్కో లబ్ధిదారులకు ఫైనాన్స్ ద్వారా లోన్ మేళ నెల్లూరు జిల్లా కావలి మున్సిపాలిటీ నందు కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఈ హెూం ఫైనాన్స్ మేడను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ లోన్ మేళాలో సివిల్, వయసు ఎక్కువ మొదలు కారణాలు వలన బ్యాంకు వారు రుణ మంజూరుకు నిరాకరించుగా వారి సొంత ఇల్లుకు కల నెరవేర్చుకోలేని వారి కోసం ప్రభుత్వం ఈజీ హెూం ఫైనాన్స్ ద్వారా రుణం మంజూరుకు అవకాశం కల్పించడం జరిగిందని, మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శనివారం మరల లోన్ మేళా నిర్వహించడం జరుగుతుందని లబ్ధిదారులు ఆధార్‌కార్డ్, పాన్‌కార్డ్, బ్యాంకు ఖాతా పుస్తకం, ఏటీఎం కార్డు, ఇంటి ఒరిజినల్ పట్టా, తమ కుటుంబ సభ్యుల్లో ఒకరిని సంయుక్తంగా లబ్ధిదారులు చేర్చే వారి ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్,పుస్తకం తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఒ రామసుబ్బారావు, ఈజి హెూం ఫైనాన్స్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ఎఫ్ సిబ్బంది సీఎం ఏం.భారతి, సివోలు కొండయ్య, విజయ్ ప్రతాప్, అరుణకుమారి, ప్రసన్న, సునీత, సిఎల్‌టిసి జనార్ధన్ ఆర్పీలు పాల్గొన్నారు.

# కురుస్తున్న వర్షం.. ఉరుస్తున్న కార్యాలయం

## ● వింజమూరు తహసిల్దార్ కార్యాలయంలో ప్రమాదకర పరిస్థితి ● దస్త్రాలకు, ప్రాణాలకు ముప్పు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** దిత్వా తుఫాన్ ప్రభా వంతో గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న చిరుజల్లులకే వింజమూరు తాసిల్దార్ కార్యాలయం ఉరుస్తూ, ప్రమాదకరంగా మారింది. సుమారు 1982లో నిర్మించిన ఈ భవనం శిథిలావస్థకు చేరడంతో, కొద్దిపాటి వర్షానికి కూడా కార్యాలయం చిత్తడి చిత్తడిగా మారిపోతోంది. కార్యాలయం స్లాబ్ అనేక నెర్రిలు (పగుళ్లు) ఇవ్వడంతో, వర్షపు నీరు నేరుగా స్లాబ్ నుంచి లోపలికి కారుతోంది. ఫలితంగా కార్యాలయంలో నీరు నిలిచిపోవడమే కాకుండా, గోడలు పూర్తిగా చెమ్మ ఎక్కుతున్నాయి. దీనికన్నా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఈ చెమ్మ కారణంగా గోడలకు ఎర్త్ (విద్యుత్ లీకేజ్) కూడా పాస్ అవుతోంది. ఈ ప్రమాదకరమైన పరిస్థితిలో అటు ఉద్యోగులు, ఇటు కార్యాలయానికి వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఈ లీకేజీలను అదుపు చేసేందుకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినప్పటికీ, పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. సిబ్బంది ప్రతికూల పరిస్థితుల్లోనే విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్లాబ్ నుంచి కారుతున్న నీటితో కార్యాలయంలోని ముఖ్యమైన దస్త్రాలు (ఫైల్స్), అలాగే ఫర్నిచర్ పాడవుతున్నాయి. తక్షణం స్పందించాల్సిన అవసరం ఉందని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ప్రజలకు, ఉద్యోగులకు భద్రత కల్పించేలా వింజమూరు తాసిల్దార్ కార్యాలయాన్ని శాశ్వత మరమ్మతులు లేదా కొత్త భవన నిర్మాణం చేపట్టాలని కోరుకుంటున్నారు.

# రెవెన్యూ వసూళ్లలో కొత్త విధానాలను అనుసరించాలి : కమిషనర్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా రెవిన్యూ సిబ్బందితో కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు మంగళ వారం సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా కమిషనర్ మాట్లాడుతూ.. రెవెన్యూ సిబ్బంది వారాంతపు లక్ష్యాలను కచ్చితంగా వసూళ్లు చేయాలని, అలాగే సర్వీస్ రిక్వెస్ట్‌లు నిర్దేశించిన సమయంలోపు పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే ఆన్లైన్లో నమోదు చేయునప్పుడు సంబంధించిన డాక్యుమెంట్ లన్నీ అప్లోడ్ చేయాలని నిర్దేశించిన సమయం లోపుల సర్వీస్ రిక్వెస్ట్‌లు పూర్తి చేయని సిబ్బందిని జీతము నుండి రికవరీ చేయబడడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బందితో సమన్వయం చేసుకొని సర్వీస్ రిక్వెస్ట్‌లు పరిష్కరించవలసిన దిగా ఆదేశించారు. రెవెన్యూ బకాయిలు, ఖాళీ స్థలాల పన్ను వసూళ్లపై శ్రద్ధ కనబరిచి సత్వరమే వసూళ్లకు చర్యలు చేపట్టాలని, బకాయి దారులకు నోటీసులు జారీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని భవనములు, డి ఫామ్ పట్టాలను కలిగిన ఇళ్లకు ఆస్తి పన్ను ఇంకను విధించని వాటిని గుర్తించి ఆస్తి పన్ను పరిధిలోకి తీసుకురావాలని ఈ సందర్భంగా కమిషనర్ తెలియజేశారు. నేషనల్ లోక్ అదాలత్ ద్వారా నోటీసులు జారీ చేసినా కూడా పన్ను చెల్లించని భవన యజమానులపై సత్వరమే తదుపరి చర్యలు చేపట్టవలసినదిగా రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. అలాగే రెవెన్యూ సిబ్బంది అందరూ సమిష్టిగా రెవెన్యూ వసూళ్లలో కొత్త విధానాలను అనుసరించి వసూళ్లకు చర్యలు చేపట్టాలని అని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టీపీఆర్ఓ వాసు బాబు, రెవిన్యూ ఆఫీసర్‌లు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాత్యాయని వ్రతం, ప్రదోషకాల పూజ





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు మంగళవారం శ్రీ అమ్మవారికి అనివెట్టి మండపం నందు ప్రత్యేకంగా ప్రత్యేక పూల అలంకారం చేసి కాత్యాయని వ్రతం చేశారు. స్త్రీలు సౌభాగ్యం కొరకు, ఆయురారోగ్యాల కొరకు, అన్యోన్య దాంపత్యం కొరకు ఈ యొక్క కాత్యాయని వ్రతంను చేయవచ్చు నని పండితులు తెలిపారు. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఉప ఆలయం అయిన శ్రీ మీనాక్షిసమేత శ్రీ సుందరేశ్వర స్వామి వారి దేవస్థానం నందు త్రయోదశి సందర్భంగా మంగళవారం ప్రదోష కాల పూజ, శ్రీ సుందరేశ్వర స్వామి వారికి, నందీశ్వరునికి అభిషేకాలు వేద పండితులు, అర్చకులచే అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారి అభిషేకాలను తిలకించడం జరిగి అనంతరం స్వామి వారి పంచామృతం, పులిహోర ప్రసాదాగా స్వీకరించారు. ఈ కార్యక్రమాలన్నీ ఆలయ సహాయ కమిషనర్ కార్య నిర్వహణాధికారి కోవూరు జనార్దన్ రెడ్డి పర్యవేక్షణలో జరిగాయి.

## ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఫించన్ల పంపిణీ : ఆర్డీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఎన్టీయార్‌భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తుం దని ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. సోమవారం ఆమె మండల కేంద్రమైన సంగంలో ఇంటింటికెళ్ళి పెన్షన్లు పంపిణీ చేయడంతోపాటు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ప్రతినెలా 1వతేదీనాడే పెన్షన్‌లను లబ్దిదారుల ఇళ్ళవద్దకే సిబ్బంది వెళ్ళి పంపిణీ చేయాలని ఆమె సూచించారు. ఈవిషయంలో సిబ్బంది ఎలాంటి అశ్రద్ధ, నిర్లక్ష్యం వహించరాదని, అత్యధికశాతం 1వతేదీనాడే పెన్షన్ల పంపిణీ జరిగేలా చూడాలని ఆమె సూచించారు. 1వతేదీ సెలవుదినమైతే ముందురోజే పెన్షన్లు పంపిణీ చేసేలా ప్రభుత్వం ఆదేశాలిచ్చినందున అలాగే ప్రతినెలా కొనసాగించాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో తహశిల్దారు బి.సోమ్లానాయక్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో మంత్రి ఆనం సుడిగాలి పర్యటన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావు పల్లి, నెల్లూరుపాళెం, పేరారెడ్డిపల్లి, ఆత్మకూరు పట్టణంలోని పలువార్డుల్లో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖా మాత్యులు ఆనం రామనారాయణరెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షంసైతం లెక్కచేయకుండా ఆయన తొలుత మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లిలో పర్యటించి రోడ్లు, డ్రైనేజిలను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం, పేరారెడ్డిపల్లిల్లో పర్యటించి రోడ్లు, డ్రైనేజి, కల్వర్టులు తదితరాలను పరిశీలించారు. తదుపరి ఆత్మకూరు పట్టణంలోని వీవర్స్‌కాలనీ, ఎల్ఆర్ పల్లి, జెఆర్‌పేట, ప్రియదర్శిని నగర్, రవితేజ కళ్యాణమండపం ఏరియా, శ్రీదేవి, భూదేవిసమేత అలఘునాధస్వామి ఆలయ ప్రాంతం, పంటవీధి, చల్లావీధి, టెక్కె, గిరిజనకాలనీ తదితర ప్రాంతాల్లో ఆయన ముమ్మరంగా పర్యటించి అక్కడి రోడ్లు, సైడుకాలువలు, కల్వర్టులు తదితరాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాల ప్రజలతో మమేకమై మాట్లాడారు. ఆయా ప్రాంతాల్లో ప్రజావసరాలను మంత్రి ఆనం పరిశీలించి గుర్తించి సంబంధిత అధికారులతో చర్చించారు. అన్నింటికి ప్రతిపాదనలు తయారు చేయాలని, ప్రాధాన్యతాక్రమంలో పనులు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్, రెవిన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు తదితరులతో మంత్రి రామనారాయణరెడ్డి పట్టణంలో ముమ్మరంగా పర్యటించి సమస్యలను అధ్యయనం చేయడంతోపాటు వాటి గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని, మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, తహశిల్దారు పి.పద్మజాకుమారి, సోమశిల ప్రాజెక్టుకమిటీ చైర్మెన్ వేలూరు కేశవచౌదరి, శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మెన్ కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ అబ్బూరు రమేష్‌నాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు నున్నా సంతోష్‌కుమార్, మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, మర్రిపాడు మండల టిడిపి అధ్యక్షుడు దేవరాల గంగాధర్‌యాదవ్, నియోజకవర్గ తెలుగుదేశం




సీనియర్ నాయకుడు కేతా విజయభాస్కర్‌రెడ్డి, పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, జిల్లా తెలుగురైతు కార్యదర్శి మద్దినేని నారాయణ, చేజర్ల తెలుగుదేశం నాయకుడు చీర్ల వెంకటేశ్వర్లు, సంగం మండల తెలుగుదేశం నాయకుడు రవికుమార్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరాభాస్కర్‌రెడ్డి, షేక్ గౌస్‌బాషా, పొడమేకల పెంచలయ్యయాదవ్, కొప్పోలు రమాదేవి, మహబూబ్‌బాషా, మాదాల శ్రీనివాసులు నాయుడు, గంధళ్ళ వేణు, దగ్గుమాటి శివకోటారెడ్డి, తెలుగుదేశం నాయకులు చెరుకూరు పద్మావతమ్మ, యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, కొండ్రెడ్డి రమణారెడ్డి, షేక్ ఖాజావలి, కొప్పోలు చిన్నపురెడ్డి, వల్లూరు వెంకటరమణారెడ్డి, పచ్చా పిచ్చయ్యనాయుడు, ఎంపిడివో పి.రఫీఖాన్, ఇరిగేషన్ ఈఈ రవి, పలువురు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.